మంగళవారం 2 మే 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

శ్రమజీవులను దోపిడీ చేసే

కార్పొరేట్ రాజకీయాలను తిప్పికొట్టాలి

- సిపిఎం, సిఐటియు, కార్మిక సంఘాల నేతల పిలుపు
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ఘనంగా మేడే దీక్షాదినం



విజయవాడలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన పతాకావిష్కరణలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



విజయవాడలో జరిగిన మేడే వేడుకల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు

సంపద సృష్టికర్తలైన శ్రమజీవులను దోపిడీ చేస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న పాలకుల విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం, సిఐటియు, పలు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల సిపిఎం, సిఐటియు, పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా పతాకావిష్కరణలు జరిగాయి. ప్రదర్శనలు, సభలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం జతకట్టి కార్మిక హక్కులను నీరుగారుస్తోందన్నారు. కార్పొరేట్లకు కొమ్ముగాయటంలో ప్రధాన పార్టీలన్నీ ఒకేరీతిన వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. దేశ ప్రజల ఐక్యతను దెబ్బతిస్తున్న మోడీ, బిజెపి విధానాలను తిప్పి కొట్టాలని, శ్రమజీవుల ఐక్యతను సాధించాలని నేతలు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండు అన్న నినాదంతో నేడు దేశంలో మతసామరస్యాన్ని, దేశ ఐక్యతను కాపాడుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించుకోవాలని అన్నారు. కార్మిక, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి పాలకులను నిలదీయాలన్నారు. కార్మికులు, శ్రమజీవులకు అండగా నిలిచే కమ్యూనిస్టులు, వామపక్షాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, వై.నరసింహారావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్, కృష్ణా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చౌటపల్లి రవి, మాదల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.





ఉయ్యూరులో జరిగిన మేడే వేడుకల్లో సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, గన్నవరంలో జరిగిన వేడుకల్లో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు (కుడివైపు)

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)



గన్నవరం మండలం ముస్తాబాదలోతడిసిన వరి, నేలవాలిన వరిని పరిశీలిస్తున్న ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, కళ్లం వెంకటేశ్వరరావు (కింద)

ముస్తాబాదలో నీట మునిగిన జొన్న

రైతుకు తీరని కష్టం

- భారీ వర్షంతో వేలాది ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
- ఉప్పు మళ్లల్లో వర్షపు నీరు
- రైతులు ఉరుకులు పరుగులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, అవనిగడ్డ, ఉయ్యూరు, మైలవరం : అకాల వర్షాలు రైతులకు తీవ్ర కష్టాలను మిగిల్చాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో మొక్కజొన్న, జొన్న, పసుపు, వరి పంటలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లోని దళ్వా వరి, మొక్కజొన్న, జొన్న పంటలు నేలవాలాయి. అలాగే తీరప్రాంతంలో సాగవవుతున్న ఉప్పు నీరుగారింది. జిల్లాలో 23,380 టన్నుల పసుపు పంట తడిచిపోయింది. పండిన పసుపు పంటలో అత్యధిక మొత్తం 1,13,831 క్వింటాళ్ల పొలాల్లో, ఇళ్ల వద్ద నిల్వ ఉంచారు. ఇలా నిల్వ ఉంచిన దానిలో తడిచిన పసుపు కుళ్లిపోయి పనికిరాకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. 1875 టన్నుల మొక్కజొన్నలు నీటిపాలయ్యాయి. టార్పాలిన్ పరజాలు కప్పి జాగ్రత్తలు తీసుకున్న మొక్కజొన్నకు నీటి చెమ్మ తగిలి నాణ్యత దెబ్బతింటుందని చెబుతున్నారు. పొలాల్లో కోతకు సిద్ధంగా ఉన్న 250 ఎకరాల్లో మొక్కజొన్న, 300 ఎకరాల్లో జొన్న నేలవాలింది. 250 ఎకరాల్లో జొన్న నేలవాలింది. పెనమలూరు, కంకిపాడు, గన్నవరం తదితర మండలాల్లో 300 ఎకరాల్లో వరి నేలవాలినట్లు వ్యవసాయశాఖ ప్రాధమిక అంచనా వేసింది. జిల్లాలోని 8 వేల 708.29 ఎకరాల సముద్ర తీర ప్రాంత భూముల్లో ఏటా సగటున 3.15 లక్షల టన్నుల ఉప్పు దిగుబడులు వస్తున్నాయి. ఉప్పు మళ్లల్లో వర్షపు నీరు చేరడంతో ఈ ఏడాది దిగుబడులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందంటున్నారు. అవనిగడ్డలో సోమవారం ఉదయం 6.45 నుండి 8 గంటల వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి పల్లప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రహదారులు పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయాయి. పంట పొలాల్లో వరి కుప్పల చుట్టూ నీరు చేరింది. ఈదురుగాలు వల్ల మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఉయ్యూరు మండలంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షంతో మొక్కజొన్న,

(మిగతా 6లో)



ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, చిత్రంలో సిఐటియు నేతలు పి.అజయ్‌కుమార్, కె.ఆర్.కె.మూర్తి, కెఎస్.కోటేశ్వరరావు, ప్రజాశకి సిబ్బంది ఎంబి నాథన్, డి.యోహన్, పి.వెంకటేశ్వరరావు, ఎస్.రమణారావు, టి.నరేష్ తదితరులు

ప్రజాశక్తి మేడే ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : మేడే సందర్భంగా ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు సోమవారం ఆవిష్కరించారు. విజయవాడలోని సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో నర్సింగరావు మాట్లాడుతూ మేడే ప్రాధాన్యతను వివరిస్తూ ఆయా రంగాల్లోని ప్రముఖులు రాసిన కథనాలతో ఎంతో ఆకర్షణీయమైన రీతిలో ప్రత్యేక సంచిక తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు కెఆర్‌కె మూర్తి, కెఎస్.కోటేశ్వరరావు, ప్రజాశక్తి ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎంబీ నాథన్, సమన్వయ కమిటీ సభ్యులు డి.యోహాన్, సిబ్బంది పి.వెంకటేశ్వరరావు, ఎస్.రమణరావు, టి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

3న డ్వార్విన్ సిద్ధాంతంలో మార్పులపై రౌండ్‌టేబుల్

ప్రజాశక్తి - విజయవాడ : పాఠ్యాంశాల్లో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని చరిత్రలో అహేతుక మార్పులు చేయడంపై ఈనెల 3వ తేదీ ఉదయం 10.30 గంటలకు విజయవాడ బాలోత్సవ భవన్ 2వ అంతస్తులో రౌండ్‌టేబుల్ సమావేశం జరుగుతుందని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఒక ప్రకటనలో తెలిపింది. పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు ముఖ్య వక్తగా పాల్గొనే ఈ సమావేశానికి ఎపి హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొవ్వ శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహిస్తారని తెలిపింది.

రేపు పీట్ సీగర్ మెమోరియల్ షో

ప్రజాశక్తి - విజయవాడ : పీట్ సీగర్ 105వ జయంతి సందర్భంగా ఈనెల 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడ బాలోత్సవ భవన్ 2వ అంతస్తు ఎసి హాలులో మెమోరియల్ షో పలు కళా సంస్థల ఆధ్వర్యాన జరుగుతుందని తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో వక్తగా ప్రజాసాహితీ నుండి కొత్తపల్లి రవిబాబు, వ్యాఖ్యాతగా డాక్టర్ అశోక్ ఆనంద్ కొప్పుల పాల్గొంటారని తెలిపింది.

వేగంగా విమానాశ్రయం ఫ్లైవోవర్ పనులు



ప్రజాశక్తి - గన్నవరం : విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం) వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సుమారు రూ.24కోట్లతో 1,400 మీటర్ల పొడవున దీనిని నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్ట్ పనులు దక్కించుకున్న కాంట్రాక్ట్ సంస్థ గతేడాది అక్టోబర్లో పనులను ప్రారంభించింది. ఇప్పటికే జాతీయ రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణ పనులను పూర్తిచేసింది. నిర్మాణానికి అడ్డంకులు లేకుండా రెండు వైపులా సర్వీస్ రోడ్లకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ కోసం కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన రహదారిని కలుపుతూ అండర్ పాస్‌ను వెటర్నరీ కళాశాల ఎదుట నిర్మిస్తున్నారు. అండర్ పాస్ వంతెనను అనుసంధానిస్తూ రెండు వైపులా నాలుగు లైన్ల వంతెన నిర్మాణం చేస్తున్నారు. మరో ఆరు నెలలో ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తిచేసి జాతికి అంకితం చేసే దిశగా నేషనల్ హైవే, కాంట్రాక్ట్ సంస్థ సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయి. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే విమానాశ్రయం వద్ద తరచూ తలెత్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు. అయితే వివిఐపిలు వచ్చే సమయంలో ఎక్కువసేపు ట్రాఫిక్ ఇక్కడ నిలిచిపోతుంది. ఫ్లైఓవర్ వల్ల ఆ సమస్య ఇకపై ఉండదని అధికారులు చెబుతున్నారు. విమానాశ్రయం నుంచి కేసరపల్లి వరకు జాతీయ రహదారిపై తరచూ చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఎన్‌హెచ్ఎఐ ఈ ఫ్లైవోవర్ నిర్మాణం చేపట్టింది. కేసరపల్లి ఎన్‌హెచ్ బైపాస్ దగ్గర నుంచి ఎయిర్‌పోర్ట్ మెయిన్ గేట్ వరకు ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్త యితే చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలు ఫ్లైవోవర్‌పై రాకపోకలు సాగించనున్నాయి. ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలు ఫ్లై ఓవర్ కింద నుంచి సర్వీస్ రోడ్లపై ప్రయాణం చేయనున్నాయి. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలకు, రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చని ఎన్‌హెచ్ఎఐ అధికారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా

(మిగతా 6లో)

కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మేడే సందర్భంగా పట్టణంలోని టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో



రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుల ఆధ్వర్యంలో సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని రిక్షా, ఆటో కార్మికులకు స్వీట్లు పంచిపెట్టి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ కార్మికుల శ్రమే దేశ సంపద సృష్టికి మూలమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేక వెంకటేశ్వర్లు, పద్మనాభుని కుటుంబరావు, నకిరకంటి వెంకట్, చావా నాగేశ్వరరావు, అమ్మనబోయిన రాణి, పొట్టపొంగు బాబురావు, నంబూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి పెద్దపీట : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని వైసిపి కార్యాలయంలో సోమవారం మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ



రాష్ట్రంలో కార్మిక వర్గానికి మేలు జరిగేలా సిఎం జగన్ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ వారికి మరింత మేలు చేశారని గుర్తు చేశారు. అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి వేతనాల్లో దోపిడీ జరగకుండా చూశారన్నారు. కర్షకులు, కార్మికుల జీవనోపాధికి, స్వయం ఉపాధికి మరింత చేయూతనిస్తూ వైయస్ జగన్ పనిచేస్తున్నారని తెలిపారు.

పసుపు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-చందర్లపాడు: చందర్లపాడు గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పసుపు రైతులను



ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు డిమాండ్ చేశారు. తడిసిన పసుపును సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు మద్దతు ధర రూ.6,800 ఉంటే బయట మార్కెట్లో కేవలం రూ.4 వేలకు మాత్రమే కొంటున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపు రైతులు కోట నరేంద్ర, నెలకుదిటి శ్రీనివాసరావు, కోటమౌలేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఎసిపిగా జనార్దన్‌నాయుడు బాధ్యతలు

ప్రజాశకి-నందిగామ: నందిగామ ఏసీపీగా కె.జనార్ధన్‌నాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన జి.నాగేశ్వర్



రెడ్డి శ్రీకాకుళం బదిలీ కాగా ఆయన స్థానంలో జనార్ధన్‌నాయుడు బాధ్యతలు చేపట్టారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎసిపికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌లను ఎసిపి మర్యాదపూర్వకంగా కలిశారు.

జెఇఇ మెయిన్స్‌లో ఆకాష్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జెఈఈ మెయిన్స్ 2023 పరీక్షా ఫలితాలలో నగరంలోని ఆకాష్ బైజూస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు 99శాతంపైగా పర్సంటైల్ సాధించారని ఆకాష్ బైజూస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిషేక్ మహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు రామాంజనేయులు కోరారి 99.28 శాతం, పర్సంటైల్, దినేష్ కుమార్ రెడ్డి గుంతాక 99.25 పర్సంటైల్ సాధించారని తెలియచేశారు. తమ సంస్థ గతంలో కూడా జెఈఈ ఫలితాలలో అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి ఫలితంగానే అద్భుతమైన విజయాలను సాధించినట్లు తెలిపారు.

రైతులను ఆదుకోవాలని ధర్నా



ప్రజాశక్తి-ఎ.కొండూరు: అకాల వర్షానికి తడిసిన మొక్క జొన్న, ధాన్యాన్ని ప్రభుత్వం మ ద్దత్తు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి మాట్లాడుతూ పంట నూర్పిడి చేసి నెలరోజులు గడుస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవటం, అకాల వర్షాలు పడటంతో కల్లాల్లో ధాన్యం తడిసి పోయిందన్నారు. దీనితో దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారన్నా రు. కళ్ళంలోకి నీళ్లు వచ్చి ధాన్యం తడి సి రైతులు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యం, మొక జొన్నలు కొనుగోలు చేయకపోతే రైతులు అందరు దాన్యం, మొక్కజొన్నలతో కంభంపాడులోని జాతీయ రహదారిని దిగ్బందిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం అనంతరం తహశీల్దాం కు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో రైతులు సిహె చ్. కష్ణయ్య, రేగళ్ల వెంకటేశ్వ రావు, రామకోటేశ్వరావు, పి చిన్న దుర్గారావు, కె. రాములు, నర్రా రాము, రవి తదితరులు పాల్గొన్నారు



భోజనం, మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. హరే కృష్ణ మూమెంట్ ఇండియా ద్వారా రోజూ వంద మందికి 30 రోజుల పాటు ఉచిత భోజనం అందజేస్తున్నట్లు ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు పి.ఎస్.వి. ప్రసాదరావు, అధ్యక్ష కార్యదర్శులు కోనేరు వెంకట రామారావు, కుర్ర సాయిరాం తెలిపారు. నిడమానూరులోని లారీ ఓనర్స్ బంకుతో పాటు నాలుగు బంకుల్లో 40 రోజుల పాటు రోజుకు వెయ్యి మజ్జిగ ప్యాకెట్ల చొప్పున మొత్తం 40 వేల ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఎం.అక్కయ్యనాయుడు, కోశాధికారి ఎం.కోటిరెడ్డి, సహాయ కార్యదర్శి కోనేరు రాధాకృష్ణ, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల లక్ష్మణస్వామి, గోపిశెట్టి వీరవెంకయ్య, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ అధ్యక్ష కార్యదర్శులు కేవీ రమేష్, కే.జగదీశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తంగిరాల ప్రభాకరరావుకు నివాళి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే



తంగిరాల ప్రభాకర్‌రావు జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు ఘాట్ వద్ద, ప్రభాకర్‌రావు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కంటి సమస్యలపై జాగ్రత్త అవసరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: వేసవిలో కండ్లకలక, కంటి ఎలర్జీలు వంటివి సాధారణంగా వస్తుంటాయని ఇటువంటి విషయంలో కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు డాక్టర్ అమన్ జోత్ కౌర్ తెలిపారు. కంటి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో అల్ట్రా వయలెట్ కిరణాలకు అతిగా రావడం వలన కళ్లకు హాని కలిగే అవకాశం ఉందన్నారు. ఇవి కంటికి అనేక సమస్యలను తీసుకువచ్చే అవకాశం ఉందని తెలిపారు. కంటికి సంబంధించి ఎర్రబడినా లేదా దురదపెట్టినా మందుల షాపుల నుండి తెచ్చుకున్న మందులు వేసుకోవద్దని, వెంటనే కంటి వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. వేసవిలో ఎక్కువగా నీరు త్రాగాలన్నారు. అలాగే చర్మాన్ని, ముఖ్యంగా కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.

సర్పంచుల సంక్షేమ సంఘం నిరసన

ప్రజాశక్తి-విజయవాడరూరల్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన ఐదో ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసి, పిఎఫ్ ఎంఎస్ అకౌంట్‌లను ప్రారంభించిన వెంటనే నిధులను విడుదల చేయాలని సర్పంచ్‌ల సంఘం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం నల్లబాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 11 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు



అందజేశారు. అనంతరం గాంధీజీ,అంబేడ్కర్ విగ్రహాలకు కూడా వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం నాయకులు వరి శ్రీదేవి, ఉయ్యూరు గోపాలరావు పాల్గొన్నారు.

గ్లాసుల పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం: జగనన్న గోరుము ముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేసినట్లు ఎంఈఓ సోమశేఖర్ నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద 4,970 గ్లాసులు ఆయా పాఠశాలల హెచ్‌ఎం లకు అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

జెఇఇలో అన్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో అన్ అకాడమి విద్యార్థులు మంచి ప్రతిభ కనపరచారని సంస్థ ప్రతినిధి ఆర్.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జేఈఈ అడ్వాన్స్‌కు 14 వేల మంది అర్హత సాధించారన్నారు. మొదటి 100లోపు ఐదుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించారన్నారు. అన్ అకాడమిలో ఆన్‌లైన్ ద్వారా పాఠాలు నేర్చుకున్న వెయ్యి మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్, 2023 పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. జేఈఈ పరీక్షకు ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ అయిన అన్ అకాడమి ఖచ్చితంగా శిక్షణ అందిస్తుందని ప్రతిఒక్కరికీ తమకు అనువైన విధంగా మంచి అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ సెంటర్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు తల్లి తండ్రులు చొరవ తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రము లోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి లక్ష్మి భార్గవి, సూపర్ వైజర్ ఉషా రాణి అధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని చిన్నారులను అంగన్వాడీ సెంటర్స్ పంపించాలని తల్లి తండ్రులను కోరారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలు ద్వారా మంచి పోషకాహారం అందించడమే కాకుండా చిన్నారులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగమణి,సువర్చలా, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి -నందిగామ: కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని నందిగామ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి వి.లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. మేడే సందర్భంగా సోమవారం నందిగామ సబ్ జైలులో నందిగామ మండల న్యాయ సేవాధికారి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, తప్పు చేశామని తెలుసుకొని, జైలులో మంచి పరిజ్ఞానం సంపాదించుకుని, భవిష్యత్తులో బంగారు బాట వైపు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొనకంచి శ్రీనివాసరావు, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: కొత్తూరు తాడేపల్లిలో అకాల వర్షానికి తడిసిన ధాన్యం రాశులను మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు బొర్రా పున్నారావు, పార్టీ నాయకులు దొంతగాని వెంకటేశ్వరరావు, వేములకొండ నాగరాజు, ఉప్పలపాటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు గోపాల్, సిఐ సతీష్

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ

ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులో తీసుకొస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివద్ధి పథంలో పయనించాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మేడే సందర్భంగా ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను సోమవారం సిఐటియు నందిగామ మండల కమిటీ కార్యదర్శి కటారపు గోపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, సయ్యద్ ఖాసిం, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు వడ్డెల్లి సాంబశివరావు, ఎస్‌ఎఫ్‌ఐ నందిగామ మండల కార్యదర్శి గోపి నాయక్, జనసేన నాయకులు కర్రీ రమేష్, ప్రజాశక్తి నందిగామ డివిజన్ ఇన్‌చార్జి ఎం.శ్రీనివాస్‌రావు, నందిగామ డివిజన్ విలేకరి ఎవి నారాయణ పాల్గొన్నారు.పేద బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం ప్రజాశక్తి దినపత్రిక పనిచేస్తుందని నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.సతీష్ పేర్కొన్నారు. ప్రజాశక్తి మేడే ప్రత్యేక సంచికను సిఐ ఆవిష్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎస్‌ఐలు పండు దొర, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఏకపక్షంగా వాచ్‌మెన్ నియామకంపై ఆందోళన

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండలం వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా నియామకాలు చేపట్టిన నైట్ వాచ్మెన్ నియామకంలో రాజకీయరంగు పులుముకుని వివాదాస్పదంగా మారింది. పాఠశాల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వాచ్మెన్ నియామకం ప్రతిపాదిస్తూ చేసిన తీర్మానాన్ని కాదని రాజకీయ అండదండలతో వివాదాస్పదంగా మార్చారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ కు సమాచారం లేకుండా ఏకపక్షంగా తీర్మానం పుస్తకాన్ని ఇంటింటికి పంపించి అరకొర సంతకాలు చేసుకొని వారి ఇష్టానుసారం తీర్మానం ప్రతిపాదించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ చైర్మన్ పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు . రెండుసార్లు మెజారిటీ సభ్యులు ప్రతిపాదించి తీర్మానించగా వాటిని కాదనటం ఎంతవరకు సమంజసం అంటూ తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం ఎస్ ఎన్ గొల్లపాలెం గ్రామంలో భర్త చేతిలో భార్య హత్యకు గురైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.తాలూకా పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం ఎస్ ఎన్ గొల్లపాలెం గ్రామంలో జరిగిన ఈ ఘటన కు కుటుంబ కలహాలే కారణమని ఈ నేపథ్యంలో భార్య వెంకటేశ్వరమ్మను భర్త తలపై మోది హత్య చేసినట్లు తెలుస్తుందన్నారు. భర్త పులి కోటేశ్వరరావు హత్య చేసిన అనంతరం పరారీలో వున్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్ పేట సిఐ రవి కుమార్ తెలిపారు.

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రజల సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి స్పందన అర్జీల పరిష్కారం, పేదలందరికీ ఇళ్లు, రీ సర్వే తదితర కార్యక్రమాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా అమలుపరిచేందుకు ఈనెల తొమ్మిదో తేదీన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రజల సమస్యలు గ్రామ సచివాలయాల పరిధిలోనే పరిష్కారం కావాలన్నారు. వారి పరిధిలో పరిష్కరించలేనివి మండలము లేదా డివిజన్లో పరిష్కారం కావాలన్నారు. అక్కడ కూడా పరిష్కారం లభించని సమస్యలకే జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి ప్రజలు అర్జీలు తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ఆ ప్రకారంగా ప్రజలకు సరైన అవగాహన కలిగించి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం యావత్తు పకడ్బందీగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. స్పందన అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా విధిగా పర్యవేక్షించాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లోఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వ సంక్షేమ కేలండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రూపొందించిన " జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24" లను సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ఏ నెలలో సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అందజేయవలెనో షెడ్యూల్ వివరిస్తూ క్యాలెండర్లో పేర్కొన్నారు. జిల్లా అధికారులు వారి శాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల సూచనల మేరకు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ రెడ్డి, మచిలీపట్నం ఆర్డిఓ ఐ కిషోర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ చైతన్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం.వెంకటేశ్వర ప్రసాద్, డి ఎల్‌డిఓ సుబ్బారావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : ప్రజల నుండి అందే స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ డా. అపరాజిత సింగ్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సంయుక్త కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ రెడ్డి, మచిలీపట్నం ఆర్డిఓ ఐస్ కిషోర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ చైతన్య లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, జడ్పీ సీఈవో జ్యోతి బసు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్.ఈ.లు సత్యనారాయణ రాజు, రమణారావు, ముడ విసి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



రెయిన్ కోట్లు అందిస్తున్న వాకర్లు, సర్పంచ్

కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయతీ కార్మికులు 70 మందికి సోమవారం గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి వీసం ప్రసాదరావు, కోశాధికారి, గంప సాంబశివరావు, ట్రాక్ ఇంఛార్జి షేక్ మున్వర్ అహ్మద్, కార్యవర్గ సభ్యులు టంకాల జగన్, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరువీధి వెంకయ్య, జాస్తి తాతారావు నిడమర్తి నాగేశ్వరరావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు కార్మిక దినోత్సవం విశిష్టత గురించి మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు రెయిన్ కోట్లు అందజేసినందుకు గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ను అభినందించారు.

డిఎ ఉత్తర్వులు జారీ పట్ల హర్షం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగులకు, పెన్షనర్లకు 2022 జనవరి 1 నుంచి ఇవ్వాల్సిన డిఏను మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎపి ఎన్ జి ఓ స్ కష్ణాజిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షులు ఉల్లి, కష్ణ తెలిపారు. జీఓ 66 ద్వారా ఉద్యోగులకు డిఏ, జీఓ 67 ద్వారా పెన్షనర్లకు డి ఆర్ 2.73 శాతం మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు. ఈ కొత్త డిఏను జూలై 1, 2023 నుంచి జీతంతో కలిపి ఇస్తారన్నారు. 2022 జనవరి నుంచి 2023 జూన్ వరకు ఇవ్వాల్సిన డి ఏ బకాయిలను సెప్టెంబర్, డిసెంబర్, మార్చి నెలల్లో 3 సమాన వాయిదాలలో ఈ ఆర్థిక సంవత్సరంలో చెల్లిస్తారన్నారు. ఈ కొత్త డిఏతో కలిపి ఉద్యోగుల మొత్తం డి ఏ 22.75 శాతం అవుతుందన్నారు. డిఏ మంజూరు చేసిన ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.



బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - మొవ్వ : మండలంలోని కూచిపూడి గ్రామంలో మహిళల పాలనలోగల పాల కేంద్రంలో సోమవారం పాల బోనస్ పంపిణీ చేశారు. పామర్రు, పెదపూడి ప్రధాన కేంద్రాలకు సూపర్వైజర్ కైలా రమేష్ పాల్గొని పర్యవేక్షించారు. కూచిపూడిలో కష్ణా మిల్క్ యూనియన్ 53 మంది సభ్యులకు రూ.68,754 లతోపాటు సొసైటీ రూ.9, 196 లను కలిపి రూ.77,950 లను పంపిణీ చేశామన్నారు. గత ఏడాది డిసెంబరు ఒకటి నుంచి ఈ ఏడాది మార్చి 31 వ తారీకు వరకు పాలుబోయిన సభ్యులకు ఒక లీటరు 15 పైసలు చొప్పున కష్ణా మిల్క్ యూనియన్ అందించి పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తోందని వెల్లడి చేశారు. వేతన కార్యదర్శి మహంకాళి సత్య శ్రీనివాస్, టెస్టర్ లంకపల్లి సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

రవిబాబుకు ఘన నివాళి

ప్రజాశక్తి పెదపారుపూడి : మండలంలోని దూళవానిగూడెంలో పొనుగుమాటి రవిబాబు అకాల మరణ వార్త ఆ గ్రామ టిడిపి అధ్యక్షుడు మదిరి శ్యామ్ ద్వారా తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా మతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో భాగంగా శవ పేటికను వర్ల మోశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దగాని లెనిన్ బాబు, మదిర అభిమన్యుడు, కలపాల కిషోర్, దూళ జమ్మి బాబు పాల్గొన్నారు.

రెపరెపలాడిన ఎర్రజెండాలు

ప్రజాశక్తి-గన్నవరం : జీవితమంతా జనం కోసమే పోరాటం చేసిన మహా నేత పచ్చలపల్లి సుందరయ్య అని, ఆయన ఆశయాల సాధనకు పాటుపడడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం కష్ణా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు అన్నారు. గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో ఆధ్వర్యంలో పుచ్చల పల్లి సుందరయ్య జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏడుచోట్ల సిపిఎం జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ... సుందరయ్య ప్రజా సమస్యల సాధనే లక్ష్యంగా పనిచేశారన్నారు. ప్రజల పార్టీ నిర్మాణంతోనే పేదల చేతికి రాజ్యాధికారం సాధ్యమని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కైలే ఏసుదాసు, కళ్ళం రాంబాబు, పాల్గొన్నారు. అదేవిధంగా గన్నవరం మండలంలోని సూరంపల్లి, గన్నవరం, కొత్తగూడెం, తెంపల్లి, చిక్కవరం, వీరపనేని గూడెం, దావాజీగూడెం, బుద్ధవరం, అల్లాపురం, చనుపల్లివారిగూడెం తదితర గ్రామాల్లో సిపిఎం జెండాలను ఎగురవేశారు. గన్నవరం లోని సిపిఎం మండల పార్టీ కార్యాలయం పై జెండాను ఆవిష్కరించారు. ఆర్థిక విశ్లేషకులు గన్నే వెంకట్రావు సుందరయ్య జీవితం నుంచి తీసుకోవలసిన ఆదర్శలను వివరించారు.**ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక సుందరయ్య భవనంలో కార్మిక జెండాను సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావులు జేండాలను ఎగురవేశారు. వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు మామిళ్ళపల్లి చిన్ననారాయణరెడ్డి, నాయకులు రజనీ, వీరమ్మ, అరుణా, కొండ, యెస్సయ, ప్రభుదాసు, సుధాకార్, హాఫీజా, పాల్గొన్నారు. అనంతరం ఇసుక ముఠా,18వార్డు, పంచావాటి, పెద్దఎరికిపాడు, రైలేపేట, ఆటోనగర్, బాపూజీనగర్, బిళ్ళపాడు, నందివాడ మండలంలోని నందివాడలో యూనియన్ నాయకులు రాజు, ఏలిశారావు, వెంకటమణి, రాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) :** బాపులపాడు మండలంలోని ఆరుగొలను, కానుమోలు, సిరివాడ, బండారు గూడెం, మల్లవల్లి, కొత్తపల్లి, ఎంజీ నగర్, వేలేరు, వీరవల్లి, హనుమాన్ జంక్షన్‌లో ప్రాంతాల్లో సిఐటి యు జెండాలను పలు సంఘాల నాయకులు సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. **పెనమలూరు :** యనమనకుదురులో జరిగిన జెండా ఆవిష్కరణలో కార్మిక నాయకులు షేక్ ఖాసిం, వైఎస్ఆర్ మున్సిపాలిటీ నాయకులు, సిపిఎం యనమకుదురు శాఖ సెక్రెటరీ సీతామాధవ, షేక్ ఇబ్రహీం, ఎస్కే బాబు, పల్లా పాపారావు పాల్గొన్నారు. **విసన్నపేట :** విసన్నపేటలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల జెండాలను సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, వివిధ సంఘాల సంఘాల యూనియన్ అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు, గంజిన బోయిన రాముసగుర్తి, శ్రీనివాసరావు, ఆకుల సత్యనారాయణ, గంధం సుబ్బారావు, షేక్ బాషా, శాంతభూషణం తదితరులు జెండాలు ఎగురవేశారు. తెల్లదేవరపల్లి చంద్రుపట్ల, రామచంద్రపురం, నరసాపురంలలో జెట్టి రాము, నరసింహారావు నాగేశ్వరావురెడ్డి జెండాలను ఎగరవేశారు. సిపిఎం జెండాను సిపిఎం మండల కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, గద్దల రామకష్ణ, ఏడుకొండలులు ఎగురవేశారు. **కంకిపాడు :** కంకిపాడు మండలంలోని కంకిపాడు, ఉప్పులూరు, క్రిస్టియన్ పేట, జగన్నాథపురం, కుందేరు, ప్రొద్దుటూరు, గొడవలు, మద్దూరు గ్రామాల్లో సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, సిపిఎం పార్టీ కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి. మండల కమిటీ సభ్యులు జి కుమారి, ఏ ఉషారాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరులో ప్రజా సంఘాలు, సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు రత్నం భాస్కరావు, సిపిఎం జిల్లా నాయకులు కె శివనాగేంద్ర, మండల కార్యదర్శి బి. రాజేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి బాజీ బాబు, సిఐటియు నాయకులు ఇస్మాయిల్, బాలగంగాధర్, మహేష్ పాల్గొన్నారు.



గుడివాడలో...



కంకిపాడులో...



చల్లపల్లిలో...



మోపిదేవిలో...

వాడవాడలా మేడే


కంచికచర్లలో...


కొటికలపూడిలో సిఐటియు స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్


జగ్గయ్యపేటలో...


మైలవరంలో...


నందిగామలో...


రెడ్డిగూడెంలో...


పెనుగంచిప్రోలులో...

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి ఐడిఎలో హెచ్‌పి గ్యాస్ కంపెనీ వద్ద మేడే సందర్భంగా జెండాను సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి పాలకవర్గం వరకు కార్మిక హక్కుల్ని అణిచి వేయాలని, కార్మికుల శ్రమను దోపిడీ చేయాలని చూస్తూనే ఉన్నారన్నారు. శ్రమజీవుల పనిని కారుచౌకగా మార్కెట్లో సరుకుగా మార్చి కట్టుబానిసలను చేస్తున్నారన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని పార్లమెంట్లో చట్టాలు చేయాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికి నేటి బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చేందుకు చూస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు అనుకూలంగా పని చేస్తోందన్నారు. మనువాద బిజెపి ప్రభుత్వం కాలగర్భంలో కలిస్తే తప్ప కార్మికులకు న్యాయం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, హెచ్‌పిసియల్ గ్యాస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబునాయక్, గాంధీ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు సూరిబాబు, రామ్మూర్తి, కొండలరావు పాల్గొన్నారు. కొటికలపూడి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యూనియన్ నూతన స్థూపాన్ని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ ఆవిష్కరించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు భీమా సౌకర్యం లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన భరోసా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ఆర్జా వెంకటేశ్వరరావు, కార్యదర్శి పేతూరు, కనకరాజు, వసంతరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. కొండపల్లి పారిశ్రామిక వాడలోని హెచ్‌పిసియల్ గ్యాస్ ఆయిల్ బిపిసియల్ కంపెనీల వద్ద, ఎన్‌టిటిపియస్ వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. మేడే సందర్భంగా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సహాయమాత పాఠశాలలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపి ఫైబర్ నెట్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి, వైఎస్ఆర్టీయుసి జిల్లా అధ్యక్షులు చిమటా సాంబశివరావు, షేక్ జానీషరీఫ్ పాల్గొన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం, తెలుగునాడు కాంట్రాక్టు కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చందర్లపాడు:** చందర్లపాడులోని బస్టాండ్ సెంటర్లో, మండలంలోని కోనాయపాలెం, తోటరావలపాడు, చింతలపాడు, ఏటూరు గ్రామాల్లో మేడే నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవళ్ల నాగేశ్వరరావు, తోట రామారావు, రామల దాసు, బత్తుల నాగసాయి, అరిగెల చెన్నయ్య పాల్గొన్నారు. సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు మాట్లాడారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నందిగామ అధ్యక్షులు సలికేటి నరేష్, పాత బైపాస్ రోడ్డు వద్ద ముఠా వర్కర్స్ సీనియర్ నాయకులు కర్రీ వెంకటేశ్వరరావు, సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ పలుచోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు. కమ్మవారిపాలెం, రాఘవపురం గ్రామాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సైదులు పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఖాసిం, గోపీనాయక్, రవి శేఖర్, దామోదర్, హుస్సేన్, లాల్ సలాం, ఏవి నారాయణ పాల్గొన్నారు. నందిగామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షులు టి.రామస్వామి, గౌరవాధ్యక్షులు షేక్ పితాన్ మేస్త్రి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నందిగామ పట్టణంలో సిఐటియు, ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిరుమల దేవి నాయకత్వంలో నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది. అనంతరం పులిహోర, మజ్జిగ అందజేశారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండల కేంద్రంలో సిఐటియు జెండాను కొండపల్లి పరమేశ్వరరావు, సిపిఎం జెండాను ఉయ్యూరు కష్ణారెడ్డి, పార్టీ కార్యాలయంలో బి.మోహనరెడ్డి జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి మాట్లాడారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయిలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్.హనుమంతరావు, మండల కార్యదర్శి బి.రాము మాట్లాడారు. మండలంలోని పోలంపల్లి, కన్నెవీడు, మంగోల్లు, డబ్బాకుపల్లి గ్రామాల్లో మేడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండేపూడి రామచంద్రరావు, కర్నాటి వెంకట సూర్యప్రకాష్‌రావు, వల్లం భద్రం, కాకరబోని వెంకటేశ్వర్లు, గొల్ల లక్ష్మీనారాయణ, తమ్మినేని రమేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యు లు పంతంగి శ్రీనివాసరావు, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వీ భద్రం, మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. చిక్కుల్లగూడెం, వామకుంట్ల గ్రామాల్లో సాంబారు వెంకటేశ్వర్లు, ఎం.ప్రభాకరరావు పాల్గొన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జంట థియేటర్ల సెంటర్‌లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు సీనియర్ నాయకులు ఎస్వీ భద్రం, నాయకులు బచ్చా మేస్త్రి, సుందర కుమార్ పాల్గొన్నారు. తొలుత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాజస్థాన్ సెంటర్ నుండి చీరాల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పిల్లి నరసింహారావు జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ అధ్యక్ష కార్యదర్శులు శివ, వీరమ్మలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** మండల కేంద్రంలోని సిపిఎం, సీఐటీయూ కార్యాలయాలు, తూర్పు బజార్, జెండా చెట్టు సెంటర్, యాదవ్ బజార్, పలు కూడళ్లలో అరుణ పతకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్, సీపీఎం నాయకులు గజ్జి పెద్దిరాజు, మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు, గురవయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద జెండాను బెజ్జం భూషణం ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎన్‌సిహెచ్ సుప్రజ, ప్రజాసంఘాల నాయకులు ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతు బజార్ సమీపంలో తోపుడు బళ్ళ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆమర్లపూడి ఆశీర్వాదం జెండా ఎగురవేశారు. ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం, పారిశుధ్య కార్మికులు జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. **ప్రజాశక్తి-వీరులపాడు:** సిపిఎం కార్యాలయం వద్ద ఇనుపనూరి లక్ష్మయ్య, సుందరయ్య స్థూపంపై వట్టికొండ రమేష్, మండలంలో షేక్ హుస్సేన్, అల్లూరు గ్రామంలో తమ్మిశెట్టి వీరయ్య, దొడ్డిదేవరపాడు గ్రామంలో ఆనందరావు, జుజ్జూర్ గ్రామంలో వెంకట, పత్తిపాటి నాగేశ్వర్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా నాయకులు కోట కళ్యాణ్, మండల కార్యదర్శి చాట్ల రవి, తమ్మిశెట్టి పుల్లారావు, సుభాని, వట్టికొండ పార్థసారథి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, హోటల్ పార్థసారథి వద్ద మీసాల గోపాలరావు, గాంధీ సెంటర్లో మీసాల గోపాలకష్ణ, పెనుగోలనులో వడ్డెరపు మాధవరావు, ఊటుకూరులో ఎన్‌జె చారి పతాకావిష్కరణ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో తోటమాలలో మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు, గాంధీ సెంటర్లో ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, తునికిపాడులో మల్లవరపు కుటుంబరావు, అనుములంకలో మద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి పతాకాలను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-ఎ.కొండూరు:** రామచంద్రాపురం, చీమలపాడు, ఎ.కొండూరు, కంభంపాడు, గొల్లమందల గ్రామాల్లో సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎస్.యోహాను, రాధాకృష్ణ, లక్ష్మయ్య, ఎస్.రామకృష్ణారెడ్డి, తాళ్లూరి రాకేష్, ఎన్.వెంకటేశ్వరావు, ఎం.నాగేశ్వరావు, ఎ.ఉమాదేవి, పద్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని డిపో సెంటర్ సామినేని విశ్వనాథం కార్మిక నగర్‌లో మేడే సందర్భంగా 13 అసంఘటిత రంగ కార్మిక సంఘాల భవనాల వద్ద ఏర్పాటు చేసిన జెండాను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. మండలంలోని రామచంద్రునిపేట, తక్కెళ్లపాడు, అనుమంచిపల్లి, అన్నవరం, బూదవాడ, షేర్ మహమ్మద్ పేట, ధర్మవరప్పాడు తండా, చిల్లకల్లు జయంతిపురం, జగ్గయ్యపేట, షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్డు తదితర గ్రామాల్లో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సోమోజు నాగమణి, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్‌మియా, కాకనబోయిన లింగారం, రామనాథం, సుబ్బారావు, షేక్ మోదిన్ జాన్, కోటేశ్వరరావు, నూకపోగు రవి, సుక్క జయరాజు, జె.వెంకటరావు, కోటేశ్వరి, ఎలకమ్మ, రంగమ్మ, భాస్కర్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం ర్యాలీలో పాల్గొన్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ


చందర్లపాడులో...


గంపలగూడెంలో...


తిరువూరులో...


వత్సవాయిలో...


వీరులపాడులో...

వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు



మచిలీపట్నంలో...(కలెక్టరేట్)



గన్నవరం మండలం ముస్తాబాదలో...



పెడనలో...

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని 25 మండలాల కేంద్రాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, గన్నవరం మండలం ముస్తాబాదలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, ఉయ్యూరులో వి.జ్యోతి, గన్నవరంలో కళ్లం వెంకటేశ్వరరావు, పమిడిముక్కలలో కె.శివనాగేంద్రం, ఉంగుటూరు మండలంలో టివి లక్ష్మణస్వామి తదితరులు పాల్గొని సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. అవనిగడ్డ, నాగాయలంక మండలాల్లో సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి, పెనమలూరులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, గుడివాడ, నందివాడల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, గుడ్లవల్లేరు మండలంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ధనశ్రీ, పెడన మండలంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, మచిలీపట్నంలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద జి.కిషోర్, బంటుమిల్లి, కృత్తివెన్నుల్లో జిల్లా సహాయ కార్యదర్శులు మాజేటి శ్రీనివాసరావు, చల్లపల్లి, ఘంటసాలల్లో ఎండి కరీంముల్లా, గూడూరు మండలంలో కె.వి.గోపాలరావు, మచిలీపట్నం సెంటర్లో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి తదితరులు పాల్గొని అరుణ పతాకాలను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన గూడూరులో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గూడూరు మెయిన్ సెంటర్, గాంధీబొమ్మ సెంటర్‌లలో, ఆటో వర్కర్స్ యూనియర్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి టెంపుల్ సమీపంలో సిఐటియు పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె.వి.గోపాలరావు, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్రమ్మ, మస్తాన్ బాషా, తాపీ వర్కర్స్ మండల నాయకులు జి.మధు, కుటుంబరావు, సోమేశ్వరరావు, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, రంగబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** మే డే సందర్భంగా సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, సీఐటీయూ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ రమాదేవి,పతాక ఆవిష్కరణ చేశారు.అలాగే చిన్న ముఠా యూనియన్ వద్ద కొడాలి శర్మ, మచిలీపట్నం తాలూకా లారీ ఎగుమతి ముఠా కార్మిక సంఘం పెద్దముఠా జెండాని అధ్యక్షులు సిఐటియు బి సుబ్రహ్మణ్యం,గ్యాస్ వర్క్ యూనియన్ జండాని సీనియర్ గ్యాస్ వర్కర్ లక్ష్మణరావు, మూడు స్తంభాల సెంటర్ ఆటో జెండాని బిఎస్ఎన్ఎల్ ఏడుకొండలు, మ్యాజిక్ యూనియన్ జెండాని యూనియన్ అధ్యక్షులు ఎం ఆదినారాయణ, అవ చైతన్య ఆటో వర్కర్స్ యూనియన్ జెండానియూనియన్ కోశాధికారి గంగాధర్, బందరు కోట ఆటో వర్కర్స్ యూనియన్ జండాని బి. సుబ్రహ్మణ్యం, గుడ్ షెడ్ ముఠావర్కర్ సీనియర్ జెండాని ఆ యూనియన్ కార్యదర్శి ఎస్ రామకష్ణ, పాత రామన్నపేట బిల్లింగ్ వర్కర్స్ జెండాని, కప ఆటో వర్కర్స్ యూనియన్ జెండాని టీ చంద్రపాల్, నాగపాత్ర సెంటర్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జెండాని సిహెచ్ జై రావు, మహమ్మద్ ఈ ఆటో వర్కర్స్ యూనియన్ జండాని, చింతగుంటపాలెం బిల్డింగ్ వర్కర్స్ జెండాని సి.హెచ్ జయరావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు అవనిగడ్డ ధర్మపురి, ప్లాట్ రిక్షా వర్కర్స్ యూనియన్ ఐదు రోడ్ల సెంటర్ ని కొడాలి శర్మ, రాజపేట సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలోశాఖ కార్యదర్శి సి హెచ్ రాజేష్ లు పతాకావిష్కరణ చేశారు.అలాగే ఏపీమున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటి యు ఆధ్వర్యంలో యూనియన్ కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం కోశాధికారి లంక రాజు జెండాలు ఎగర వేశారు. మేడే సందర్భంగా మచిలీపట్నం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్మికుల జెండాను మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఎగురవేశారు. అలాగే ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఎస్ఐసి డివిజినల్ కార్యాలయం వద్ద అంతర్జాతీయ కార్మిక దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పతాకాన్ని యూనియన్ అధ్యక్షులు జె. సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధులలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్, ఐసిఇయు నాయకులు జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, టి. చంద్రపాల్, వి.ఆర్.ఎన్. ఠాగూర్, ఎస్.వి. రత్నారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ కష్ణాజిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం ఉయ్యూరులో ని మనికొండ శ్రామిక భవనం ఆవరణలో మేడే స్ఫూర్తితో సీపీఎం జెండాను ఎగురవేశారు. సీపీఎం కష్ణా జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కోసూరి శివనాగేంద్రం, సీపీఎం కష్ణా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.జ్యోతి, సీఐటీయూ జిల్లా నాయకులు బి.రాజేష్,ఇస్మాయిల్ గంగాధర్,ం ్త్నం భాస్కరరావు, ఐద్వా ప్రాంతీయ నాయకురాలు బి.కీర్తి,ెకవిపిఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మాది గోపాల్, డివై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాజిబాబు తెల్లాకుల పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** మండలంలోని కొడాలి, కొత్తపల్లి, ఘంటసాల పాలెంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, జటావత్ శివశంకర్ నాయక్, గొరుముచ్చు వెంకటేశ్వరరావు, మురారి వెంకటేశ్వరరావు, తుమ్మల చంద్రమౌళి, ఉప్పల ప్రసాదరావు, పొనగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కొడాలిలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకల్లో సీఐటీయూ నేత గొరుముచ్చు కోటయ్య స్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొరుముచ్చు రవిచంద్ర్‌బాబు, చీర్ల అజయ్ కుమార్, యడ్లపల్లి గోవిందరాజులు, చీర్ల వెంకటేష్, గొరుముచ్చు శ్రీనివాసరావు, పడమటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడాలని ఈ సందర్భంగా నేతలు పిలుపు నిచ్చారు. మే డే సందర్భంగా ఘంటసాలపాలెంలో ఉప్పల భాస్కరరావుకు సిపిఎం నేతలు నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** శ్రమశక్తి మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అంకాల సుబ్బారావు ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక 16 వ డివిజన్లోని ఐదు రోడ్ల సెంటరులోని మెకానిక్ స్థూపంకు జెండాను ఆవిష్కరించారు. ఉపాధ్యక్షులు బండారి సూర్యనారాయణ, షబ్బీర్ బిలాల్, సయ్యద్ అమీర్ జాన్, కోశాధికారి ఎంఎ ఖాన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి(చల్లపల్లి) :** చల్లపల్లి బస్టాండ్ వద్ద ఉన్న స్థూపం జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు నిర్వహించారు. రిక్షా స్టాండు, పామర్రు, బందరు, నడకుదురు ఆటో పాయింట్లు, ముఠా కార్మికుల ఆధ్వర్యంలో, టాక్సీ స్టాండ్ వద్ద జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సిఐటియు కార్యదర్శి ఎండి కరిముల్లా, సిఐటియు నాయకులు వి. వసంతరావు, నాయకులు రావుల దావీదు, మొవ్వ వాసుదేవరావు, కాళీ మిల్క్ సిద్దిబ్, అశ్విని కుమారు, జి. రాధాకష్ణ, నెరుసు నాగేశ్వరావు ముత్యాల రామకష్ణ, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. అలాగే చల్లపల్లిలోని సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు జెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని పుచ్చగడ్డ, లక్ష్మీపురం, నడకుదురు, వెలివోలు, రామానగరం తదితర గ్రామాలలో గ్రామ పార్టీ నాయకులు జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమలలో లంకపల్లి సత్యం, గోళ్ళ బాబురావు, బండారి కోటేశ్వరావు గుర్రం బిక్షం, బొంతు నాగేశ్వరరావు, మాతంగి లక్ష్మయ్య, కే బాబురావు, అవనిగడ్డ సాంబశివరావు, గురుపత్తి గోపాలం, మేడేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెయింటింగ్ వర్కర్స్ బైక్ ర్యాలీ నిర్వహించారు.పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో సిఐటియు బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ, శ్రీనివాసరావు, కొమ్మలపాటి రవి, గుత్తికొండ శ్రీనివాసరావు, ఆకునూరి వెంకటేశ్వరరావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి ప్రధాన్ సెంటర్ లోనే ఆటో స్టాండ్ వద్ద జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సిఐటియు మండల కార్యదర్శి చిరివెళ్ల రాజశేఖర్, మోపిదేవి శ్రీనివాసరావు, కారంకి వెంకటేశ్వర, కర్లపూడి కోటేశ్వరరావు, నాగరాజు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. అలాగే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద, చిరువోలు, నాగాయ తిప్ప, చిరువోలులంక, మేరకనపల్లి గ్రామాల్లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించి మేడే వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి బండి ఆదిశేషు, కొమ్ము జయ, బండి నిర్మల, రెడ్ రౌతు వేణు, సింగోతు ఏడుకొండలు, ధోనే సహదేవుడు, కంచర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** పెడనలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోల్ నాయుడు, అలాగే విఘ్నేశ్వర ఆటో తోట మూల సెంటర్లో సిఐటియు జెండా, ముఠా కార్మికుల ఆధ్వర్యంలో గఫార్ సిఐటియు జండా ఆవిష్కరించారు. తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు కే వెంకటేశ్వరరావు తాపీ వర్కర్స్ జెండా ఆవిష్కరించారు. బ్రహ్మ ఆటో వర్కర్స్ యూనియన్ సత్రం సెంటర్లో జెండా సిఐటి జెండా ఆవిష్క రణ చేశారు. ఈ కార్యక్రమంలో పంచల నరసింహారావు, సిఐటియు మండల కార్యదర్శి గోరు రాజు, వాసా గంగాధరం పేరిశెట్టి విశ్వనాథం, అలాగే సిపిఎం పార్టీ బ్రహ్మపురం శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉట్ల పేరయ్య, వాసా గంగాధర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నందం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని బొడ్డపాడు, వల్లూరు పాలెం, కళాసు మాలపల్లి, తోటల వల్లూరు, పాముల లంక,యాకమూరు,, కొమ్మమూరు, గరికపర్రు గ్రామాలలో ఎర్రజెండాను ఎగరవేశారు. అంబటి శ్రీను, సేలం ప్రకాశరావు, జుజ్జువరపు యోసేపు, ఏమినేని లెనిన్, బడుగు తిరుమలరావు, ఏమి నేని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) :** ఉంగుటూరు మండంలోని కోయగురపాడు, లంకపల్లి, ముక్కపాడు, ఇందుపల్లి, నందమూరి, మానికొండ, తరిగోపుల, వేంపాడు, చాగంటిపాడు, వెల్దిపాడు, ఎలుకపాడు, తుట్టగుంట, వెన్నోతుల గ్రామాలో నిర్వహించిన కార్యక్రమాల్లో సిపిఎం మండల పార్టీ సెక్రటరీ అజ్మీర్ వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవీ లక్షణ స్వామి, మండల కమిటీ సభ్యులు టీవీ రామ్మోహన్, ఎస్ కే సలీం, కె రామరాజు, కే సీతారామరాజు, టి రమణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** బిల్డింగ్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవనిగడ్డ సీఐ జి శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చౌటపల్లి రవి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నపురెడ్డి నాగేశ్వరరావు, యాసం శ్రీనివాసరావు, మా దాస్ కుమార్, బండారి నాగభూషణం, పెనుమూడి రాజశేఖర్, వన్ రెడ్డి సురేష్ దామెర్ల రమేష్, పరశురామయ్య, బాలకష్ణ, కడప వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్లాట్ఫామ్ రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు చౌటపల్లి రవి జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మేడే జెండాను సిఐటియు నాయకులు చౌటుపల్లి రవి ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్రంశెట్టి ఆదినారాయణ, ఎక్క టి శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి భారతి, వ్యాపారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రు పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ సర్కిల్ సెంటర్, గపూర్ సెంటర్, కార్పెంటర్ కాలనీ, చాట్లవానిపురం, పెద్ద మద్దాలి తదితర ప్రాంతాల్లో పార్టీ, సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. ఒడుగు గంగాధర్ ప్రసాద్, ముళ్ళపూడి విల్సన్,వేము పెదబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలం లో ఎలమర్రు చినపారపూడి, పెదపారుపూడి, పంచాయతీలలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్, మండల సిఐటియు కార్యదర్శి ఉప్పలపాటి అనూష, అధ్యక్షులు వేము వెంకటేశ్వరరావు, కష్ణారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** స్థానిక బస్టాండు సెంటర్ లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో భవన నిర్మాణ జెండాను ప్లంబర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బొగ్గవరపు కోటేశ్వరరావు జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభకు సిఐటియు మండల కార్యదర్శి ఎండి.బహిలీం సాహెబ్ అధ్యక్షత వహించగా సిపిఎం నాయకులు బి.వి.శ్రీనివాస రావు తదితరులు హాజరై మాట్లాడారు. అలాగే తాసిల్దార్ ఆఫీసు ఎదురుగా రోడ్డుపై గల సిఐటియు జెండాను మండల ఉపాధ్యక్షురాలు పుల్లెలుగుల రమాదేవి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు సీహెచ్ చందన, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి మేకల జయలక్ష్మి, పంచాయితీ వర్కర్స్ మండల అధ్యక్షులు మద్దాల జగన్, సి.ఐ టి.యు.మండల కార్యదర్శి ఎండి బహిలీం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** మొవ్వ మండలంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, మండల నాయకులు కే.రాజశేఖర్ ల పర్యవేక్షణలో కార్మిక, కర్షక ,శ్రామిక వర్గాల నుండి హజరైన ప్రతినిధులు వివిధ ప్రదేశాలలో ఎర్రజెండా లను ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆటో యూనియన్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులతో పాటు వివిధ సంఘాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అవనిగడ్డలో...



ఘంటసాలలో..



గుడ్లవల్లేరులో...



తోట్లవల్లూరులో...

మొదటి పేజీ తరువాయి

రైతుకు తీరని నష్టం

పసుపు పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. చిన ఓగిరాలలో రైతు వెనిగళ్ల కుటుంబరావుతోపాటు మరికొంత మంది రైతులు పొలంలో ఆరబెట్టిన మొక్కజొన్న కండెలు నీటిలో మునిగిపోయాయి. గండిగుంట, ఆకునూరు, పెదఓగిరాల గ్రామాల పరిధిలోనూ మొక్కజొన్న తడిసింది.మైలవరం మండలంలో అకాల వర్షాలతో రైతన్నలు ఉరుకులు పరుగులు పెట్టారు. పొలాల్లో, ఎఎంసిలో ఉన్న ఉన్న మొక్కజొన్నలు, ధాన్యం రాసులు తడవకుండా కాపాడుకునేందుకు పరదాలు కప్పారు. ఎఎంసి అధికారులు సకాలంలో పట్టాలు ఇవ్వకపోవడంతో మొక్కజొన్నలు, ధాన్యం తడిచాయని రైతులు చెబుతున్నారు. ఎఎంసిలో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న రాశులను రైతు సంఘం నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకట్రెడ్డి, నాయకులు సిహెచ్.సుధాకర్, న్యాయవాది రావూరి రమేష్ బాబు పాల్గొన్నారు.

కృష్ణాలో 43.6 మిల్లీ మీటర్ల వర్షపాతం
అత్యధికంగా గుడివాడలో 80.2 మిమీ

ఉపరితల ద్రోణి ప్రభావంతో కృష్ణా జిల్లాలోని 25 మండలాల్లో సోమవారం సగటున 43.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గుడివాడలో 80.2 మిల్లీమీటర్లు, పెదపారుపూడిలో 72.4, బాపులపాడులో 64.2, చల్లపల్లిలో 61.8, నందివాడలో 59.2, మోపిదేవిలో 56.2, నాగాయలంకలో 55.6, ఉంగుటూరులో 48.6, కంకిపాడులో 43.4, అవనిగడ్డలో 42.6, బంటుమిల్లిలో 42.4, మచిలీపట్నంలో 42.2, పెనమలూరులో 40.2, పెడనలో 39.2, పామర్రులో 38.6, వుయ్యూరులో 38.6, గుడ్లవల్లేరులో 36.8, కృత్తివెన్నులో 36.4, మొవ్వలో 27.4, గన్నవరంలో 26.4, కోడూరులో 18.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పడిమిముక్కలలో అత్యల్పంగా 7.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి - గన్నవరం : అకాల వర్షాలకు తడిసి పంట నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గన్నవరం మండలం ముస్తాబాద ప్రాంతంలో వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను, తడిసిపోయిన మొక్కజొన్న పంటను రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు పరిశీలించారు. ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి అయిందని, పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురిసి తీవ్ర నష్టం కలిగించిందని నేతల ఎదుట మొక్కజొన్న రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసి దెబ్బతిన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని విన్నవించారు. వరి సాగు చేసిన రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది పెట్టుబడి రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు అయ్యిందని, పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురిసి నిండా ముంచాయని రైతు కడియాల సూర్యనారాయణ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ వర్షాలకు తడిసి దెబ్బతిన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయడంతోపాటు పూర్తిగా దెబ్బతిన్న పంటలకు పరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. ముందుగా అధికారులు నష్టంపై సర్వే చేసి తడిసి రంగు మారిన పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను ఆదుకునే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. రైతు సంఘ నాయకులు సూరగాని సాంబశివరావు, కౌలు రైతు సంఘం నాయకులు కైలే ఏసుదాసు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దాసి బాబురావు, కే.వెంకటేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా విమానాశ్రయం ఫ్లైవోవర్ పనులు

మొదటి పేజీ తరువాయి


వివిఐపిల రాకపోకల సమయంలో ఎయిర్‌పోర్టు వద్ద వాహనాలు ఫ్లైఓవర్ పైనుంచి వెళ్లిపోతాయి. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు ఇప్పుడు పరిష్కారం దొరికిందని

జగనాసురా ఫొటోలు దగ్ధం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ధర్మానికి వ్యతిరేకంగా సొంత బాబాయిని గొడ్డలి పోటుకి గురిచేసి ఆ నిందను నారా చంద్రబాబు నాయుడు మీద తోసి అక్రమంగా అధికారంలోకి వచ్చిన జగనాసురకు ప్రజాక్షేత్రంలో ఘోర పరాభవం తప్పదనీ మాజీమంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జగనాసురా ఫోటోలను దగ్ధం చేశారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ అక్రమ మార్గాల్లో అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా ఒక రాక్షస పాలన సాగిస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై పక్ష సాధిస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సాధికార కన్వీనర్లు అశోక్ కుమార్ గౌడ్, అక్కుమహంతి రాజా, గొర్రెపాటి గోపి చంద్, మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో అవినీతి మాఫియా రాజ్యమేలుతున్నాయని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట రామ్ విమర్శించారు. అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో సోమవారం జగనాశ్వర అవినీతి నేర రాక్షసుని చిత్రాల ను చించివేసే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో జగనాసుర దుష్ట పరిపాలనకు అంతం పలకాలని పిలుపు నిచ్చారు. వైసిపి రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక కర్షక వ్యతిరేక పరిపాలన సాగిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం రైతులకు దాన్యం సొమ్ము సక్రమంగా చెల్లించడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, మాచవరపు ఆదినారాయణ, బండే రాఘవ ,మండలి ఉదయ భాస్కర్, బచ్చు రఘునాథ్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడివాడ :ఎన్‌టిఆర్ కుటుంబాన్ని, గుడివాడ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన అసలైన వ్యక్తి కొడాలి నాని కాదా అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో అభినవ జగనాసుర అనే బ్రోచర్లను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడివాడకు చేయాల్సిన అభివృద్ధిని గాలికి వదలి, చంద్రబాబు వెన్నుపోటు దారుడు అంటు విమర్శించడం చూస్తుంటే గురివింద సమేత గుర్తుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ. నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు గోవాడ శివా, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు పాల్గొన్నారు..



మచిలీపట్నంలో...



అవనిగడ్డలో...

రామాలయంలో ప్రేమజంట



ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం బుద్దాల పాలెం గ్రామంలోని రామాల యంలోకి సోమవారం ఓ ప్రేమ జంట ప్రవేశించి గడియ పెట్టడంతో గ్రామస్తులను విస్మయానికి గురిచేసింది. యువతి సచివాలయ ఉద్యోగిని కాగా, యువకుడు నిరుద్యోగి కావడం వల్ల తమ ప్రేమకు కుటుంబ సభ్యుల నుండి ప్రమాదం ఉందని, పోలీసు రక్షణ కావాలని డిమాండ్ చేశారు. తమకు రక్షణ కల్పించకపోతే ఆత్మాహతికి సిద్ధమని తెలుపుతూ ఆలయం గర్భ గుడిలోనే కూర్చున్నారు. మచిలీపట్నం రూరల్ సిఐ రవికుమార్ బుద్దాలపాలెం చేరుకొని ప్రేమజంటతో మాట్లాడి ఇరువురి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని హామీ ఇచ్చారు. సిఐతోపాటు ఎస్ఐ వాసు, సిబ్బంది పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసి యేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సెంటరులోని లూయిస్ డాగురే విగ్రహం వద్ద అధ్యక్షులు చిలంకుర్తి నాగభూషణం (శేషు), ప్రధాన కార్యదర్శి వంక అనంత కుమార్, కోశాధికారి ఎంవివి శ్రీరామ్, కార్యవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు. రెండు సంవత్సరాలు ఈ కార్యవర్గం కొనసాగుతుంది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మచిలీపట్నంలో ఫోటోగ్రాఫర్లకు సంబంధించి స్థల సేకరణ, ఫోటో భవనం నిర్మాణం చేపట్టవలసి ఉందన్నారు. న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ, గౌరవ అధ్యక్షులు కే సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, బి నాంచారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ నాగబాబు, వైస్ ప్రెసిడెంట్ బి సత్యనారాయణ, పి హరి, అధికార ప్రతినిధి జి సుధీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బుద్ధన బాబి, సహాయ కార్యదర్శి స్వామి, వాసు, ప్రసాద్, శేషు, పిఆర్‌ఓ రాకేష్, రవి, సాయి ఫణి, కార్యవర్గ సభ్యులు చిన్న, హరి, బాబు, శ్రీనివాస్, సాయి, ఫణీంద్ర, పూర్ణ, గౌతమ్, సుబ్రహ్మణ్యం, సందీప్ తదితరులు కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

ముత్యాలమ్మ దేవస్థానానికి రూ.50వేల విరాళం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల దేవరకోట గ్రామాల ఇలవేల్పు అయిన కోటముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధి పనులనిమిత్తం ఘంటసాల గ్రామానికి చెందిన దోనేపూడి వీరరాఘవేంద్రరావు 50 వేల రూపాయలు ఆలయం ట్రస్టీ వేమూరి ప్రవీణ్ కి సోమవారం విరాళంగా అందించారు. ఈ కార్యక్రమం లో ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, ఘంటసాల పిఎసిఎస్ అధ్యక్షులు వేమూరి రత్నశే ఖర్, దోనేపూడి కోటేశ్వరరావు , దోనేపూడి రామకష్ణ చౌదరి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో మేడే దినోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి సూచనలతో అర్థశాస్త్ర అధ్యాపకురాలు ఏ వీర కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కృష్ణాజిల్లా సిఐటియు అధ్యక్షులు సిహెచ్ రవి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్ర మంలో భాగంగా రాజ్యాంగం కల్పించిన కార్మిక హక్కులు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక సంక్షేమ పథకాలు మేడే చరిత్ర సబ్ ప్రైమ్ సంక్షోభం గురించి రవి విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్థశాస్త్ర అధ్యాపకురాలు వీరకుమారి మాట్లాడుతూ నూతన ఆర్థిక సంస్కరణల ప్రభావం సామాజిక ఆర్థిక చైతన్యం కల్పించడంలో కారుల మార్క్స్ వంటి తత్వవేత్తల పాత్ర తెలిపారు. ఫిరంగులు కాలుతూ గుండెలను చీల్చుతూ కారుతున్న నెత్తురు జెండా ఎగరాలి శ్రమను గౌరవిద్దాం శ్రమ చేద్దాం అని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



విద్యార్థుల చేత నినాదాలు చేయిస్తున్న సిఐటియు నాయకులు చౌటపల్లి రవి , అర్థశాస్త్ర అధ్యాపకురాలు ఏ వీర కుమారి

ఎంపిఎ ఫోర్త్ సెమిస్టర్ ప్రాక్టికల్స్ ప్రారంభం

ప్రజాశక్తి - మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచి పూడి నాట్య కళా పీఠంలో ఎంపిఏ నాలుగవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీ క్షలు సోమవారం ప్రారం భమయ్యాయి. ఈ పరీక్షలకు 17 మంది విద్యార్థులు హాజర య్యారు. ఎగ్జామినర్‌గా వేదాంతం పార్థసారథి వ్యవహరించగా ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగ శాస్త్రి పర్యవేక్షణలో డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు నట్టు వాంగం, వేదాంతం వెంకట దుర్గా భవాని గాత్ర సహకారం, వసుమర్తి హరినాథ శాస్త్రి మదంగంపై సహకరించారు .

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి : ఎంఎల్ఎ



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల : ధాన్యాన్ని కొనుగోలు చేయ డానికి కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని పామర్రు ఎమ్మెల్యే కైలె అనిల్ కుమార్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతుల నష్టపో కుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులు మేలు చేయడానికి నేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రావాలని కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. లంకపల్లి, మంటాడ, తాడంకి గ్రామాలలో ధాన్యాన్ని కొనడానికి అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంల తహసీల్దావర్ రాజ్యలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసప్రజ, కొనమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తమా పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : వాతావరణ, తదితర కాలుష్య కారకాల ప్రభావంతో వయస్సుతో తేడాలేకుండా చిన్న వయస్సునుంచి పెద్దవారి వరకు ఆస్తమా వ్యాధి ప్రభావం చూపుతూ ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళవారం ప్రపంచ ఆస్తమా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పిన్నమ నేని నర్సింగ్ హోమ్ లో సోమవారం ఆలమ్ పల్మోక్యూర్ డివిజన్ ఆధ్వర్యంలో అందరికి ఆస్తమా నుండి రక్షణపై అవగాహన సదస్సునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు పిన్నమేని చంద్రమోహన్, పిల్లల వైద్యనిపుణుడు పవన్ కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ సాధారణంగా వాయు, దుమ్ము ధూళి కాలుష్యం, పొగ త్రాగడం, పువ్వుల నుండి వచ్చే పుప్పొడి, రసాయనాలు, మానసిక, శారీరక ఒత్తిడి, తేమ వల్ల ఆస్తమా సోకే అవకాశంఉందని, కాలుష్య నివారణకు మొక్కలు నాటి సంరక్షించడం, బయట ప్రదేశాల్లో మాస్క్ తప్పనిసరిగా ధరించ డంతో పాటు ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. నాదెళ్ల దుర్గా కిషోర్, ఎస్. చంద్రతేజ చింతా సోములు తదితరులు పాల్గొన్నారు.

కేసరపల్లి అభివృద్ధి కోసమే భూములిచ్చాం : రైతులు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో గ్రేటర్ స్థాయిలో అభివృద్ధి చెందిన గ్రామాల జతలో కేసరపల్లి కూడా చేరుతుందని ఐఎఎస్ అధికారులు చెప్పిన మాటలను విశ్వసించి జగనన్న లేఅవుట్ ఏర్పాటుకు భూములు ఇచ్చామని రైతులు జాస్తి విజయ భూషణ్ కుమార్, ఏ. బోస్, గారపాటి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం కేసరపల్లి గ్రామంలో రైతులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జాస్తి విజయ భూషణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేయడానికి 73 ఎకరాలు ప్రభుత్వానికి రైతులు ఇచ్చారని తెలిపారు. దానిలో లేఅవుట్ వేసి 2836పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని చెప్పారు. మొదటి ఫేజ్ లో 1056 మంది ఇళ్ల పనులు ప్రారంభించిపూర్తి చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిన ఏరియాలో కూడా రోడ్లు వేసి వాటర్ కనెక్షన్లు ఇస్తే అక్కడ పిల్ల నిర్మాణం చేపట్టేందుకు లబ్దిదారులు సిద్ధంగా ఉన్నారని వివరించారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు వచ్చి సదరు విషయాన్ని గుర్తించి రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అదేవిధంగా ఏలూరు కాల్వ పై వంతెన ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని చెప్పారన్నారు. ఈ కాలనీ పూర్తి అయితే కేసరపల్లి దశ దిశ మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే కొంతమంది అభివృద్ధి నిరోధకులు భూముల సేకరణలో ఏదో అవకతవకలు జరిగిపోయాయని తప్పుడు ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు. మరో రైతు బోస్ మాట్లాడుతూ 14 ఎకరాలు భూసేకరణలో ఇచ్చానన్నారు. ఎకరానికి 70 లక్షలు పరిహారంగా ప్రభుత్వం ఇచ్చిందని, ఇందులో ఏ ఒక్క అధికారికి కూడా ఒక్క రూపాయి కూడా తాము ఇవ్వలేదన్నారు. తమ పొలంలో నీరు నిల్వ చేసుకోవ డానికి 40 సెంట్లలో కుంట తవ్వుకున్నామని, అది చెరువు అంటూ కొంతమంది వ్యతిరేకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈసమావేశంలో గారపాటి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పొట్లూరి బసవరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

అవనిగడ్డ-కోడూరు రహదారిని బాగుచేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రయాణికులకు నరక కోపంగా తయారైన అవనిగడ్డ-కోడూరు రహదారిని పునర్ నిర్మించాలని జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఆ రహదారిని పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మోదుమూడి వంతెన నుండి రామచంద్రపురం వంతెన వరకు ఉన్న కోడూరు వైపు వెళ్లే రహదారి ఎండాకాలంలో కురిసిన వర్షాలకు కూడా రహదారిలో ఉన్న గుంటల్లో వర్షపు నీరు నిల్వ ఉండి తటాకాలను తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారిని నిర్మించాలన్నారు.

మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం


సెంట్రల్ నియోజకవర్గంలో ర్యాలీ


సిఆర్‌డిఏ కార్యాలయం వద్ద


21వ డివిజన్‌లో...

ప్రజాశక్తి-విజయవాడ: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వాడవాడలా సిఐటియు, సిపిఎం జెండాలు రెపరెపలాడాయి. మేడే ఔన్నత్యాన్ని చాటిచెపుతూ కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. అన్నదానం, మజ్జిగ, లస్సీ, మంచినీరు పంపిణీ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తోన్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని నేతలు పిలుపునిచ్చారు. పూర్ణానందంపేటలోని విఎంసి వెహికల్ డిపోలో సిఐటియు అనుబంధం డ్రైవర్స్ యూనియన్ జెండాను సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, క్లీనర్స్ యూనియన్ జెండాను యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ ఆవిష్కరించారు. అనంతరం డిపోలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దుర్గాపురంలో, రైల్వే స్టేషన్ వద్ద సిఐటియు జెండాను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. పాత ప్రభుత్వ వైద్యశాల వద్ద ఉంచి ఆటోలతో ఊరేగింపుగా వెళ్లి ఆయా సెంటర్లలో జెండాలను ఆవిష్కరించారు. పప్పుల మిల్లు సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. ఆలీబేగ్ స్ట్రీట్ నుంచి పెద్ద ఎత్తున ముఠా కార్మికులు ప్రదర్శనగా వెళ్లి జెండాలను ఆవిష్కరించారు. మహంతిమార్కెట్ సెంటర్‌లో మజ్జిగ, సమోసాలు పంపిణీ చేశారు. మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా 35 సెంటర్లలో జెండావిష్కరణ జరిగింది. తూర్పు నియోజకవర్గ పరిధిలో 16 సెంటర్లలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె దుర్గారావు, ఎంవి సుధాకర్, నాయకులు టి ప్రవీణ్, వై సుబ్బారావు, ఎం బాబూరావు, బి గోవిందు, ఆర్ కోటేశ్వరరావు, సిహెచ్ నరసింహులు, రాము, ఎం హనుమంతరావు, ఎంవి రమణ, జగదీష్, భూలోకం, స్టీఫెన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని 21 డివిజన్లలో, తూర్పు నియోజకవర్గ పరిధిలో 26 సెంటర్లలో సిపిఎం జెండాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె శ్రీదేవి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు పి కృష్ణమూర్తి, ఆర్ కోటేశ్వరరావు, కె సరోజ, వై సుబ్బారావు, వెలగా శ్రీనివాసరావు, ఎం శివ, వెంకటరామిరెడ్డి, వి సుందరరామరాజు, బి.చిన్నారావు, టి చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, కోరాడ రమణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** సిఐటియు తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో పటమట ఈసేవ వద్ద బహిరంగ సభ జరిగింది. సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు సంపాదించుకున్న కార్మిక చట్టాలన్నీ నేడు నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. కార్మిక సమస్యల మీద సమ్మె చేయడానికి, యూనియన్లు పెట్టడానికి వీల్లేదని ఆంక్షలు విధిస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చిన ప్రభుత్వాలు ఒక్కటి కూడా అమలు చేయడం లేదన్నారు. దీనిపై రానున్న కాలంలో కార్మిక పోరాటాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. మే 3న విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై రాస్తారోకోలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ, ఆశా వర్కర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ ఎ.కమల, ఎన్.కోటబాబు, సిటీ ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉదయ్, హాకర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు శేఖర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి.బి.రాజు తదితరులు పాల్గొన్నారు. ఐదో డివిజన్ సిపిఎం ఆధ్వర్యంలో సున్నపుబట్టీల సెంటర్‌లో పతాకాన్ని సిపిఎం విజయవాడ తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు గుండిమెడ క్రాంతికుమార్ ఆవిష్కరించారు. గుంటూరు బాపనయ్య నగర్‌లో పతాకాన్ని సిఐటియు నాయకులు ఆంటోని, ఏడు కొండలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజయ్, జోషి, ప్రసాద్, జాన్, శివ తదితరులు పాల్గొన్నారు. మొగల్‌రాజపురంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 200 మందితో ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పతాకాన్ని ఆవిష్కరించారు. బందిలదొడ్డి సెంటర్‌లో దావులూరి శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద కొమరవల్లి విజయ్, రావిచెట్టు వద్ద జరిగిన కార్యక్రమంలో తలపుల సుధాకర్, నిమ్మతోట సెంటర్ వద్ద సీనియర్

కార్మిక దినోత్సవ వేడుకల్లో నేతలు

నాయకరులు కుందేటి సత్యనారాయణ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని నగర కమిటీ సభ్యులు మురహరిరావు పర్యవేక్షించారు. న్యూ గిరిపురం తరిమెల నాగిరెడ్డి భవన్ వద్ద సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఏసు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు కె.సహదేవుడు, వై.శ్రీనివాస్, కె.వి.దుర్గారావు, వి.ఎన్.వి. రాజ్యలక్ష్మీ, సంధ్యారాజు, వి.లక్ష్మణరావు, జి.శేషు, ఎస్.శంకర్, ఎస్.కె. కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. ఏలూరు రోడ్డు ఎస్ ఆర్ ఆర్ కాలేజీ, మాచవరం ఆంజనేయ స్వామి గుడి, మాచవరం డౌన్, పడవలు రేవు, లెనిన్ నగర్ మధ్యకట్ట ప్రాంతాల్లో 1, 2 డివిజన్ల సిపిఎం శాఖల ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు జి.నటరాజు, శాఖ కార్యదర్శి జి ప్రసన్నరావు, మండేపూడి అజయ్ కుమార్, ఎం.మల్లయ్య, ఎస్‌కె బాష తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్:** నున్న, పాతపాడు, పి నైనవరం, అంబాపురం గ్రామాలలో సిపిఎం మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, పి నైనవరం కార్యదర్శి చప్పిడి రాంబాబు, నున్న కార్యదర్శి గుంటక చిన వెంకటరెడ్డి, సిఐటియు నాయకులు కల్యాణ, శివయ్య, మరియదాసు అరుణ పతాకాలను ఆవిష్కరించారు. నున్నలోని పవర్ గ్రిడ్ వద్ద డిజిఎం కెవిఎల్‌జి చౌదరి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-భవానీపురం:** పశ్చిమ నియోజకవర్గంలో 60 సెంటర్లలో సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. మజ్జిగ, స్వీట్లు పంపిణీ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పాత రాజరాజేశ్వరి పేట కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ, అజయ్‌కుమార్, ఎ.వెంకటేశ్వరరావు, అమరావతి బాలోత్సవం కన్వీనర్ పి.మురళీకృష్ణ, సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్తిబాబు, సిఐటియు పశ్చిమ నగర అధ్యక్ష కార్యదర్శులు జి వెంకట్రావు, ఇవీ నారాయణ, జి ఆదిలక్ష్మి, కె సూరిబాబు, ఎస్ సుబ్బారెడ్డి, వి సాములు, పి రాజు, ఎం కొండారెడ్డి, జి బాల దుర్గారావు, ఆర్ మోహన్, ఎండి జిలాని, జి నాగ సుబ్బారెడ్డి, బాబు ఖాన్ కొండ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర కేంద్రంలో...

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ దుర్గాపురంలోని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మేడే ప్రాధాన్యత, నేడు కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు, వాటికి వ్యతిరేకంగా నిర్వర్తించాల్సిన పోరాటాలు తదితర విషయాలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, కోశాధికారి కెఆర్‌కె మూర్తి, సెంట్రల్ సిటీ నాయకులు ఆర్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.


పశ్చిమ నియోజకవర్గంలో...


పటమట సభలో మాట్లాడుతున్న నర్సింగరావు


సిఐటియు రాష్ట్ర కార్యాలయం వద్ద పతాకావిష్కరణ


కార్మికులకు ఆహారం పంపిణీ చేస్తున్న బాబూరావు


మాచవరంలో...


విజయవాడ రూరల్‌లో...

సందడిగా ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-విజయవాడ: పలు రుచికరమైన వంటకాలు, నదీతీరం వెంబడి ఎంతో హాయిని గొలిపే వాతావరణం, వినోదం, ఉల్లాసం నడుమ "రివర్ ఫ్రంట్ ఫుడ్ పెస్టివల్" స్థానిక పున్నమిఘాట్ నదీ ఒడ్డున కొనసాగుతుంది. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు గత నెల 29 నుంచి ఈ నెల 7 వరకు కొనసాగుతాయి. నగరంలోని పెద్ద స్టార్ హోటల్స్ అయిన నొవోటెల్, డివి మానర్, వివంత, రుస్తుడు స్వాన్ వంటి స్టార్ హోటల్స్ ఇక్కడ స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. వెజ్, నాన్ వెజ్‌తో కూడిన మిల్లెట్ దోశ వంటి వినూత్న కాంబినేషన్‌లను అందిస్తున్నాయి. సరమైన ధరలకు, ప్రీమియం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నాయి. జబర్దస్త్ టీమ్ కామెడీ స్కిట్స్, డ్యాన్స్ టీమ్, కిడ్స్ ర్యాంప్ వాక్, ఇతర సంగీత కార్యక్రమాలు, ప్రముఖుల సందర్శనలతో పున్నమి ఘాట్‌లోని వేదికపై సందడి నెలకొంది. కుటుంబాలతో పాటు పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ ఉత్సవాల్లో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తూర్పు నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జి దేవినేని అవినాష్, పలువురు కార్పొరేటర్లు, నగర వాసులు పెద్ద ఎత్తున పాల్గొని సోమవారం రాత్రి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ మాట్లాడుతూ...రివర్‌ఫ్రంట్ ఫుడ్ ఫెస్టివల్‌ను నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆహారం, వినోదం, ఉల్లాసానికి సంబంధించి అరుదైన కలయికను అందజేసే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ ఉత్సవాల్లో 20 స్టాల్స్ వరకు ఏర్పాటు చేస్తున్నారన్నారు. సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పని చేస్తాయన్నారు.



ఎంఎల్‌ఎ మల్లాదికి మాతృ వియోగం

సిఎం జగన్ నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు మాతృవియోగం కలిగింది. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎమ్మెల్యే తల్లి మల్లాది బాలత్రిపుర సుందరమ్మ నక్కల రోడ్డులోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంజి రోడ్డులోని ఎమ్మెల్యే మల్లాది ఇంటికి చేరుకుని సుందరమ్మకు నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర మంత్రులు జోగి రమేష్, మేరుగ నాగార్జున, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా, ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జీ దేవినేని అవినాష్, ఎపిఎస్‌ఎఫ్‌ఎల్ చైర్మన్ పూనూరు గౌతంరెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ మల్రిరాజశేఖర్, కాపుకార్పొరేషన్ చైర్మన్ అడపాశేషగిరి తదితరులు సుందరమ్మకు నివాళులర్పించారు.


సుందరమ్మకు నివాళులర్పిస్తున్న సిఎం జగన్